ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 07.10.2024 సమయం 18 -10 గంటలు

ముఖ్యాంశాలు

1. అభివృద్ధి పథంలో నక్సలిజమే పెద్ద అవరోధమని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అన్నారు.
2. రాష్ట్రంలో చెరువుల సమగ్ర సర్వే చేపడుతున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు.
3. సింగరేణి కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు బోనస్ చెక్కులను పంపిణి చేసింది.
4. పంట రుణమాఫి పథకం పూర్తయిన వెంటనే, రైతు భరోసా పథకం చేపడతామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హామి ఇచ్చారు.

**LWE MEETING:**

కేంద్రం - రాష్ట్రాల సమన్వయంతో దేశం లో నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలిస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. ఈరోజు కొత్త ఢిల్లీలో వామపక్ష తీవ్రవాద ప్రభావిత రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమీక్షా సమావేశానికి అమిత్ షా అధ్యక్షత వహించారు. నక్సల్స్ హింసాత్మక ఘటనలు 16 వేల నుంచి దాదాపు 7 వేల 700 కి తగ్గాయని, వచ్చే ఏడాది నాటికి ఈ సంఖ్య మరింత తగ్గుతుందని హోంమంత్రి హామీ ఇచ్చారు. పౌరులు , భద్రతా దళాల మరణాలు 70 శాతం తగ్గాయని హోం మంత్రి చెప్పారు . అభివృద్ధి పథంలో నక్సలిజమే పెద్ద అవరోధమని, దీని వల్ల ఎవరికీ ప్రయోజనం లేదన్నారు. నక్సలిజంతో సంబంధం ఉన్న యువకులంతా ఆయుధాలు వదిలి జనజీవన స్రవంతిలోకి రావాలని అమిత్ షా విజ్ఞప్తి చేశారు. ఈశాన్య , జమ్మూ కాశ్మీర్ , ఛత్తీస్‌గఢ్ తో సహా నక్సల్స్ ప్రభావిత రాష్ట్రాల నుంచి

దాదాపు 13 వేల మంది యువత ఆయుధాలను విడనాడి ప్రధాన స్రవంతిలో చేరారని ఆయన తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఆంధ్రప్రదేశ్ నుంచి హోం మంత్రి హాజరయ్యారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి , తెలంగాణ డీజీపీ జితేందర్, తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

**NSD**

**DY CM- MUSI:**

రాష్ట్రంలో చెరువుల సమగ్ర సర్వే చేపడతామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్‌లోని నదులను , చేరువులను భవిష్యత్తు తరాలకు సంరక్షించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని , ఎవరికీ హాని కలగకుండా చూడాలని ఆయన అన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ప్రజల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ప్రభుత్వం మూసీ నదిని పునరుజ్జీవింపజేస్తుందని, అందరికీ ఆమోదయోగ్యమైన మార్గాల ద్వారా చెరువులను పరిరక్షిస్తుందని పునరుద్ఘాటించారు. ప్రజల ప్రయోజనాలను పరిరక్షించడంతోపాటు నదులు , జలవనరులను పునరుజ్జీవింపజేసేందుకు ప్రతిపక్షాలు సూచనలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పేదల ప్రయోజనాలను ప్రభుత్వం కాపాడుతుందని అన్నారు. 2014 నుంచి 2023 మధ్య కాలంలో హైదరాబాద్‌లోని నీటి వనరులు , చెరువులు ఎలా ఆక్రమణకు గురయ్యాయో, భవన నిర్మాణాలు ఎలా జరిగాయో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మీడియాకు వివరించారు.

**-------------MSL**

**SINGARENI:**

సింగరేణి కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు బోనస్ చెక్కులను పంపిణీ చేసింది. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి , శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంస్థ 2 వేల 412 కోట్ల రూపాయల లాభాన్ని ఆర్జించింది . ప్రభుత్వం కార్మికులకు 33 శాతం బోనస్‌ను ప్రకటించింది , ఒక్కో

కార్మికునికి సుమారుగా 1 లక్షా 90 వేల రూపాయలు లభించాయి . ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ... సింగరేణి కార్మికుల భవిష్యత్తును కాపాడేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. వచ్చే పండుగకు ముందే బోనస్ చెక్కులను పంపిణీ చేయడం కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కృషికి అద్దం పడుతుందన్నారు. కార్మికులను ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత అని , సింగరేణిని ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని అన్నారు. మొదటిసారి కాంట్రాక్టు కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం బోనస్ పంపిణీలో చేర్చడం గొప్ప విషయమని పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. శ్రామిక సామర్థ్యాలను పెంపొందించేందుకు ప్రభుత్వం చెన్నూరు, రామగుండంలో నైపుణ్య కేంద్రాలను ఏర్పాటు చేసిందని , ఐటీ , పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు.

**MIDDAY**

**<u>బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి</u>**

రైతులందరికీ పంట రుణాలు మాఫీ చేయాలని బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశా రు. ఈరోజు నిర్మల్ జిల్లా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రుణమాఫీ విషయంలో తప్పుదోవ పట్టించేలా మాట్లాడా రని పేర్కొన్నారు. ఇప్పటి వరకు తెలంగాణలో సగం మంది రైతులకు మాత్రమే రెండు లక్షల లోపు రుణాలు మాఫీ చేశారని, ఇంకా సగం మంది రైతులు రుణమాఫీ కాక ఎంతో ఇబ్బంది పడుతున్నారని మహేశ్వర్ రెడ్డి చెప్పారు.

పిటిసి, నిర్మల్

**KTR:**

ప్రజల సంక్షేమం, అభివృద్ధిని తుంగలో తొక్కి మూసీ అభివృద్ధి ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాధాన్యత ఇస్తున్నారని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు

విమర్శించారు. రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందని అంటున్న ముఖ్యమంత్రి ఒకటిన్నర లక్షల కోట్ల రూపాయల వ్యయంతో మూసీ నది ఒడ్డు అభివృద్ధి ప్రాజెక్టు వంటి బృహత్ కార్యక్రమాలను చేపడుతున్నారని విమర్శించారు. దీని వెనుక రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశ్యం ఏంటని ప్రశ్నించారు.

**X**

**RSS:**

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ , 100వ వ్యవస్థాపక సంవత్సరాన్ని పురస్కరించుకుని తెలంగాణలోని హైదరాబాద్ , రంగారెడ్డి తదితర జిల్లాల్లో పలు చోట్ల రూట్ మార్చ్ నిర్వహించారు. రూట్ మార్చ్ లో వందలాది మంది ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు. 2025లో ఆర్ఎస్ఎస్ ఏర్పడి 100 ఏళ్లు పూర్తవుతాయి. ఆర్ఎస్ఎస్ యూనిఫాం ధరించి లాఠీలు పట్టుకున్న కార్యకర్తలు రోడ్లపై డప్పుల మోతలతో ఏకధాటిగా కవాతు చేశారు.

**DESK**

<u>**బుర్రా వెంకటేశం సమీక్షా సమావేశం**</u>

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 9న హైదరాబాద్ ఎల్.బి. స్టేడియంలో ఉపాధ్యాయ నియామక పత్రాలు అందజేయనున్న సందర్భంగా ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలనీ రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం అధికారులను ఆదేశించారు. ఎల్.బి. స్టేడియంలో జరుగుతున్న ఏర్పాట్లపై జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

HYD-PTC

**TUMMALA:**

రైతుల నుంచి ఏదైనా అసంతృప్తి ఉంటే అది ప్రభుత్వాన్ని ప్రభావితం చేస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఈరోజు హైదరాబాద్

గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన ప్రజలతో ముఖాముఖి కార్యక్రమంలో నాగేశ్వరరావు మాట్లాడుతూ... తమ ప్రభుత్వం రైతులకు 18 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేసిందన్నారు. ఏదైనా బిజెపి పాలిత రాష్ట్రంలో పంట రుణమాఫీ పథకం అమలవుతుందా అని ఆయన ప్రశ్నించారు. పంట రుణమాఫీ పథకం పూర్తియన వెంటనే రైతు భరోసా పథకం ప్రారంభిస్తామని అన్నారు. ముఖాముఖి కార్యక్రమంలో భూ వివాదాలు, ఉద్యోగ నియామకాలు, పింఛన్లు, ఇందిరమ్మ పథకంలో ఇళ్ల స్థలాలు తదితర సమస్యలకు సంబంధించి మొత్తం 95 దరఖాస్తులను మంత్రి స్వీకరించారు.

**MID DAY**

**BHADRADRI KOTHAGUDEM**

ప్రసాద్ పథకం కింద చేపట్టిన పనులు వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ =రోజు పర్ణశాల శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానమును సందర్శించిన కలెక్టర్.. పర్ణశాల ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దే విషయంపై అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రసాద్ పథకం కింద చేపట్టిన పనులన్నీ వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు.

PTC, **KOTHAGUDEM**

**THEEGALA:**

త్వరలో తెలుగుదేశం పార్టీలో చేరతానని మాజీ బిఆర్ఎస్ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో ఈరోజు ఆయన నివాసంలో సమావేశం జరిపిన తరువాత కృష్ణారెడ్డి విలేకరులకు ఈ విషయం ప్రకటించారు. మాజీ ఎమ్మెల్యే వెంట బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, ఆయన అల్లుడు మర్రి రాజశేఖర్ రెడ్డి ఉన్నారు. తెలంగాణలో ఎన్టీఆర్ తరహా ప్రభుత్వాన్ని పున ప్రతిష్టించేందుకు తెలుగుదేశం పార్టీ కోల్పోయిన ప్రాభవాన్ని తిరిగి తీసుకువచ్చేందుకు తను కట్టుబడి వున్నానని తీగల కృష్ణారెడ్డి ఈ సందర్భంగా చెప్పారు.

**DESK**

**WEATHER:**

రానున్న 48 గంటల్లో తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లో ఉరుములు , మెరుపులతో కూడిన ఈదురు గాలులు కురిసే అవకాశం ఉంది. రానున్న ఏడు రోజుల్లో రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం పేర్కొంది. గత 24 గంటల్లో రాష్ట్రంలో ఒకటి రెండు చోట్ల వర్షాలు కురిశాయని నివేదికలో పేర్కొంది.

**PN**

**COTTON DAY:**

ఈరోజు ప్రపంచ వ్యాప్తంగా ప్రపంచ పత్తి దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. ప్రతి సంవత్సరం అక్టోబర్ 7న, ప్రపంచవ్యాప్త వస్తువుగా పత్తి ప్రాముఖ్యతను గుర్తించడానికి , పత్తి రైతులు , పత్తి పరిశ్రమ ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి అవగాహన కల్పించడానికి ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. పత్తిని ప్రధానంగా వస్త్ర పరిశ్రమలో ఉపయోగిస్తున్నప్పటికీ, పశుగ్రాసం, వైద్య సామగ్రి, ఆహారంలో వాడే నూనె తయారీకి కూడా పత్తిని ఉపయోగిస్తారు . ప్రస్తుతం , ప్రపంచంలో చైనా తర్వాత భారతదేశం రెండవ అతిపెద్ద పత్తి ఉత్పత్తిదారుగా ఉంది.

**NSD**

**డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు – నాగర్ కర్నూల్**

లబ్ధిదారులకు అందించే విధంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు కావలసిన మౌలిక వసతులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. ఈరోజు నాగర్ కర్నూలు జిల్లా , కల్వకుర్తి పట్టణంలో పూర్తయిన 240 ఇ ళ్లను పరిశీలించిన కలెక్టర్ రెండు పడకల గదులకు కావలసిన మౌలిక వసతులను కల్పించాలని అధికారులను కోరారు. మిషన్ భగీరథ, విద్యుత్తు సరఫరా, డ్రైనేజీ, రోడ్లు తదితర అవసరాలను పూర్తిచేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

PTC, నాగర్‌కర్నూల్ జిల్లా

**ALL INDIA RADIO: HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 7th Oct, 2024**

**SDP:HR**

**PAGE NO: 01**

**SINGARENI:** The State Government distributed bonus cheques to Singareni workers today. Deputy Chief Minister Bhatti Vikramarka, Revenue Minister Ponguleti Srinivas Reddy and IT and Industry Minister D Sridhar Babu participated in the event. The Company earned a profit of 2,412 crore rupees for the financial year 2023- 24 and the government announced a 33 per cent bonus for the workers, with each worker receiving approximately 1.9 lakh rupees. Speaking on the occasion, Deputy Chief Minister Bhatti Vikramarka reiterated the Congress government's commitment to safeguard the future of Collieries workers. He noted that the distribution of the bonus cheques before the upcoming festival reflects the Congress government's dedication to the welfare of the workers. He said the government’s only responsibility is to sustain and support them and assured the State government will take all necessary measures to protect Singareni and its workers Ponguleti mentioned that it was a significant step by the State government to include contract workers in the bonus distribution for the first time. IT and Industry Minister D Sridhar Babu announced that the government has established skill centres at Chennur and Ramagundam to enhance the capabilities of the workforce. He also mentioned that the State government plans to fill 1,800 vacancies, ensuring a transparent recruitment process. MIDDAY 18

**WEATHER:** A thunderstorm accompanied by lightning and gusty winds is likely to occur at isolated places in Telangana during the next 48 hours. The Meteorological Centre said in its daily weather report that light to moderate rain or thundershowers is likely to occur at a few places or at isolated places in the State during the next seven days. Rain occurred at one or two places in the state during the last 24 hours, the report added. PN 6

**COTTON DAY:** World Cotton Day is being celebrated across the globe today. Every year on 7th of October, the day is observed to recognise the importance of cotton as a global commodity and to promote awareness about the challenges faced by cotton farmers and the cotton industry worldwide. While cotton is mainly used in the textile industry, it is also important for animal feed, medical supplies, and making edible oil. Currently, India is the second-largest cotton producer in the world, after China. NSD 7

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 7th Oct, 2024**

**SDP:HR**

**PAGE NO: 02**

**LWE MEETING**:Union Home Minister Amit Shah today said that Naxalism is being completely eradicated from the country with better center-state co-ordination from the government. Shah today chaired a review meeting with the Chief Ministers of Left-Wing Extremism (LWE) affected States in New Delhi today. The Home Minister said that incidents of Naxal violence have come down from over 16 thousand to around 7 thousand 700. He assured that this number will reduce further by next year. Shah also highlighted that deaths of civilians and security forces have reduced by 70 percent. He said that Naxalism is the biggest obstacle in the path of development, and it is not going to benefit anyone. Shah has appealed all the youth associated with Naxalism to leave the weapons and come in mainstream. He said that around 13 thousand youth from Naxal affected States including the North-East, Jammu and Kashmir, and Chhatisgarh have shunned their weapons and joined the mainstream. Chief Minister Revanth Reddy attended a crucial meeting Home minister of Andhra Pradesh attended the meeting. Chief Secretary Shanti Kumari, Director General of Police (DGP), Jitender, Chief Minister's Principal Secretary Vasishta Adi, Additional DGP, Intelligence, Shivadhar Reddy, and SIB IGP Sumathi also attended the meeting. NSD 17

**RSS:** The Rashtriya Swayamsevak Sangh (RSS), took out a route march at several places in Hyderabad, Rangareddy and other districts in Telangana to commemorate the 100th foundation year. Hundreds of RSS workers participated in the route march. The RSS will complete 100 years of its formation in 2025. Dressed in the RSS uniform the cadres holding lathi marched in unison to the drum beats on the roads. The police accorded permission to the cadre in the State. DESK 6

**TUMMALA:** State Agriculture Minister Thummala Nageswara Rao stated that any dissatisfaction from the farmers would affect the government. Speaking at a face-to-face interaction program organized at Gandhi Bhavan today, Nageswara Rao said his government has waived off 18,000 crore rupees in loans for farmers. During the face-to-face program, the Minister received a total of 95 applications related to various issues, including land disputes, job placements, pensions, and housing under the Indiramma scheme. Some problems were resolved on the spot in coordination with the concerned district Collectors. MIDDAY 8



**THEEGALA**: Former Bharat Rashtra Samithi (BRS) MLA Theegala Krishna Reddy today announced he would soon join the Telugu Desam Party (TDP). Krishna Reddy inform media His announcement came following a meeting with Andhra Pradesh chief minister N Chandrababu Naidu at his residence in

Hyderabad. The former mayor of Hyderabad was accompanied by BRS MLAs Malla Reddy and Mari Rajshekhar Reddy. He called for establishing NT Rama Rao's (NTR) style of governance in Telangana. He reiterated his resolve to restore the TDP's lost glory. DESK 8

**Dy CM- Musi**: Deputy Chief Minister Mallu Bhatti Vikramarka today said the State government will conduct a comprehensive survey of lakes in the State. He said government is committed to protect rivers and lakes in Hyderabad for future generations while not harming anyone. Addressing the media conference in Hyderabad, Deputy Chief Minister made it clear that the Government is also committed to protect the interests of the people. He reiterated that the Government will rejuvenate Musi and protect lakes through ways and means acceptable to everyone. He called upon opposition parties to give suggestions to rejuvenate the water bodies. He explained to the media, how the water bodies and lakes in Hyderabad got encroached and constructions took place between 2014 and 2023 through a PowerPoint presentation. -----------MSL 11

**KTR:**BRS working president and MLA K Taraka Rama Rao criticizes Chief Minister Revanth Reddy for prioritising Musi Riverfront Development Project over people's welfare and development. He castigated the Chief Minister for claiming that the State is drowning in debt, while simultaneously orchestrating grand programmes like Musi Riverfront project with 1.5 lakh crore rupees. He questioned the reasoning behind the State government's plans. He doubted how the State government plans to fund Musi Riverfront project when claims to have no funds on one hand to implement crucial schemes like crop loan waiver and Rythu Bandhu investment support for farmers. X 9



**RAMAGUNDAM:** The Telangana State Power Engineer Association opposed the State government's decision to construct an 800 MW supercritical thermal power station in Ramagundam in Peddapalli district in a joint venture between TGGENCO and Singareni Collieries Company Limited (SCCL). The JAC formed by the engineers wants the proposed thermal power station, wholly owned by Genco and not as a joint venture with Singareni Collieries. The association members pointed out that it was nothing but encouraging privatisation as the Centre has 49 percent stake in Singareni. PN

**<u>ADD TUMMALA:</u> The minister asked whether crop loan waiver scheme is being implemented in BJP ruled States. He said soon after crop loan waiver the government will implement Rythu Barosa scheme.**

**<u>HEADLINES</u>**

1. Union Home Minister Amit Shah says Naxalism is the biggest obstacle in the path of development, and is not going to benefit anyone.
2. Deputy Chief Minister Mallu Bhatti Vikramarka says State government will conduct a comprehensive survey of lakes in the State.
3. The State Government distributes bonus cheques to Singareni collieries workers today.
4. Agricultural Minister assures to implement Rythu Barosa scheme soon after completion of crop loan waiver.

**<u>ORDER</u>**

LWE MEETING – DY CM MUSI – SINGARENI -

**<u>BREAK</u>**

RSS - – KTR – TUMMALA – ADD TUMMALA — THEEGALA - COTTON DAY – WEATHER – RAMAGUNDAM - - OTHER ITEMS IF ANY….